నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం14 జనవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు




# మంచితనానికి మారుపేరైన ముత్యాలయ్య హఠాన్మరణం.

## ఆటో కార్మికులు, స్నేహితుల నివాళి.



**చిట్టమూరు మేజర్ న్యూస్**దచిట్టమూరుకు చెందిన గోనుపల్లి ముత్యాలయ్య(52) శనివారం ఉదయం హఠాన్మరణం పొందారు. స్థానికుల కథనం మేరకు శుక్రవారం ఒక్కసారిగా బీపీ లెవెల్స్ పెరిగి సొమ్మసిల్లి పడిపోవడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు చెప్పారు.ఆటో కార్మికుడిగా కొనసాగిన ముత్యాలయ్య స్థానికంగా అందరితో కలుపుగోలుగా,ఆరోగ్యంగా, ఉల్లాసంగా,ఉత్సాహంగా ఉంటూ హఠాన్మరణం పొందడంపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్మిక పక్షపాతిగా,స్నేహానికి విలువిచ్చే,వ్యక్తిత్వం కలిగి,మంచితనానికి మారుపేరైన ముత్యాలయ్య మరణం తీరని లోటని పలువురు ఆటో కార్మికులు, స్నేహితులు తెలిపారు. సిఐటియు కొత్తగుంట ఆటో యూనియన్ నాయకులు కృష్ణాపట్నం సునీల్,పఠాన్ రసూల్ ఖాన్,అచ్చుయ్య,ఆటో కార్మికులు,స్నేహితులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భౌతికంగా దూరమైనా ఆయన జ్ఞాపకాలు ఉంటాయని గుర్తు చేసుకున్నారు.ముత్యాలయ్య మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# రావిపాడు లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం రావిపాడు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు స్థానిక సర్పంచి కొండపల్లి లక్ష్మమ్మ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా ఆయనకు భాజా భజంత్రీలతో పుష్పాలతో ఘన స్వాగతం పలికారు మహిళలు ఆయన నుదుట తిలకం దిద్ది కర్పూర హారతులు అందించి స్వాగతం పలికారు తదుపరి ఆయన ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమం పథకాల ఫలితాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు ప్రజలు చెప్పిన సమస్యలను విని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని వారికి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వారి జీవనోపాధికి కుటుంబ పురోభివృద్ధికి కృషి చేయాలని లక్ష్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు అదేవిధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తమ జీవితాన్ని ఉన్నత దిశగా తీర్చిదిద్దుకోవాలని లక్ష్యంతో విదేశీ విద్యా పథకాన్ని అమలు



చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాస్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి కొండపల్లి రమేష్ నాయుడు మద్దూరి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య మద్దూర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి మద్దూరు బాలకృష్ణారెడ్డి విజయ్ కృష్ణ రెడ్డి మండాది గోవింద్ రెడ్డి మద్దూరు చిన్నికృష్ణారెడ్డి గవ్వల మల్లికార్జున రోడ్డ కొండయ్య వెంగళరావు రామారావు స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు

# ఘనంగా ఖాదర్ వలీ గంధ మహోత్సవం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలంలోని అనుమసముద్రం గ్రామంలో శుక్రవారం రాత్రి నాగూర్ ఖాదరవలి గంధ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో జెండాను మేళతాళాలు పకీర్ల జరాబులతో బాణాసంచా కాల్చుతూఊరేగింపు నిర్వహించి అనంతరం గ్రామం లో జెండా మాను వద్ద జెండాను ప్రతిష్టించారు అనంతరం భక్తులకు గంధాన్ని పంచి పెట్టారు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం కమ్యూనిటీ పెద్దలు గ్రామస్తులు షేక్ కాలేషా, యాస్దాని, షేరాజ్ అలీ, అక్బర్ బాషా, నాయబ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆత్మకూరు రథసారథి విక్రముడి జన్మదినం



## మేకపాటి బర్తడే నాడు.భారీ రక్తదానం..

## వైసిపి సీనియర్ నాయకులు. కే రఘునాథ్ రెడ్డి..

**సంగం.మేజర్ న్యూస్.**సంగం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైసీపీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రెడ్ క్రాస్ వారి సహకారం తో రక్తదాన శిబిరం నిర్వహించి..వైసీపీ నాయకులు రక్తదానం చేశారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అనతికాలంలో రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చుకొని ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు బాలచంద్రారెడ్డి ,గృహ సారదుల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి,సర్పంచ్ ల సంఘం నియోజకవర్గ ప్రతినిధి చందన్ కుమార్, ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి,రామారావు, వైసీపీ యువజన సంఘం నాయకులు జనార్దన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు గంట నరసింహులు,మైనార్టీ నాయకులు జహంగీర్ , దేవాలయచైర్మన్. పెరుమాళ్ళ రవీంద్రబాబు,శంకరయ్య,శివ,వేణు,శివ,నరేష్ గుప్తా, ఎందాసి మహేష్.తదితరులు పాల్గొన్నారు.

## రజకుల చైతన్య సభ ను జయప్రదం చేయండి గంజాం



**కొండాపురం మేజర్ న్యూస్:::** జనవరి 21వ తేదీ ఉదయం 10 గంటలకు జరగబోయే రజక చైతన్య సభకులి ఆత్మకూరు నియోజకవర్గం , మర్రిపాడు మండలం , నేర్ధినం పాడు గ్రామ లో రజకుల చైతన్య సభకు రజక సోదరులను ఆహ్వానిస్తున్న మన రజక నాయకుడు గంజాం రాఘవేంద్ర, కుందుర్తి పోతురాజు ,రజక ఉద్యోగసంఘాల మరియు జూమ్ టీమ్ నాయకుడు పోట్లదుర్తి బుజ్జయ్యా, గంధం అంకయ్య , పూడిపర్తీ మురళి , వేములపాటి మణికుమార్ , గంజాం మహేష్ , పెనుమల్లి మధన్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : పొదలకూరు సీ.ఐ రాం బాబు




**పొదలకూరు మేజర్ న్యూస్..** పొదలకూరు సర్కిల్ పరిధిలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పొదలకూరు సీ.ఐ రాం బాబు హెచ్చరించారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో పొదలకూరు ఎస్.ఐ మస్తానయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా కోడి పందేలు, జూదం నిర్వహణ, ఇతర అసాంఘిక కార్యక్రమాలు నేరమన్నారు. ఈ ఉత్తర్వులను ఎవరైనా అధిగమిస్తే చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు. ఎక్కడైనా కోడి పందేలు, జూదం,ఎద్దుల పోటీలు,నాటుసారా కాయడం అమ్మడం, దొంగతనాలు లాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు తెలిస్తే ఆ సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. 9440700006, 9440700007నంబరుకు ఫోన్ చేసి సమాచారాన్ని తెలపాలని కోరారు. వీటిపై తీసిన ఛాయాచిత్రాలు, వీడియోల్ని ఈ నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. పోలీసుల గట్టి నిఘా, గస్తీ ఉంటుందన్నారు. సెలవులకు ఊర్లకు వెళ్లే వారి సమాచారం ఇస్తే ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.

## వేగవంతంగా డ్రైనేజీ పనులు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న డ్రైనేజీ పనులను వేగవంతం చేశారు త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నారు ఈ సందర్భంగా కాంట్రాక్టర్ మాల్యాద్రి మాట్లాడుతూ డ్రైనేజీ పూర్తి చేయడంతో గ్రామంలో మురుగనీటి సరఫరా సక్రమంగా ఉంటుందని ప్రజలకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఏర్పడకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు అందుచేత త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు

## బుక్కాపురంలో ముగ్గుల పోటీలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బుక్కాపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమ వారమైన మకర సంక్రాంతి పండుగ రోజు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాటం రమణారెడ్డి తెలిపారు ఈ పోటీలలో విజేతలైన ప్రథమ బహుమతి 5116 దాత వనిపెంట వెంకటసుబ్బారెడ్డి ద్వితీయ బహుమతి3116 దాత ఎంపీటీసీ సభ్యురాలు బసిరెడ్డి సుమలత మూడవ బహుమతి 2116 దాత ఎంపిటిసి సభ్యురాలు కాటం ప్రసన్న అందజేస్తున్నట్లు రమణారెడ్డి తెలిపారు కావున ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు

## తాళమ్మ గుడిలో ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు



**గూడూరు, మేజర్‌న్యూస్** భోగి పండుగను పురస్కరించుకుని తాళమ్మ అమ్మవారికి ఎంఎల్ఏ వెలగపల్లి వరప్రసాద్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం గుడిలో ఎంఎల్ఏ తోపాటు పలువురు పూ.జలో పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా తాళమ్మ గ్రామోత్సవం గూడూరు పట్టణంలో నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో భాగంగా పట్టణంలోని తాళమ్మ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాసిన నాగులు, గిరిబాబు, కోదండరామయ్య, సురేష్ రెడ్డి, ముని, అన్నం మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేకపాటి

## విక్రమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కేతు బోయిన రమేష్, ఆధ్వర్యంలో ఏ.ఎస్ పేట నుండి ఆత్మకూర్ బైపాస్ లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి, దేవాలయం వరకు యువతతో శుభాకాంక్షలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి సన్నిధిలో మళ్లీ ఆత్మకూరు శాసనసభ్యులుగా విక్రమ్ రెడ్డి, గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత, డి.మహేష్,షేక్. అలీమ్,జె.ప్రసాద్, గని, అలియాస్ అల్లుడు, పలువురు వైయస్ఆర్ పార్టీ యువత పాల్గొన్నారు

## సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా మద్దూరి

**వింజమూరు మేజర్ న్యూస్** జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా వింజమూరు నడిమూరుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఎంపిక చేసినట్లు మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసన్ రెడ్డి తెలిపారు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నేతగా మద్దూరి సేవలందించారు మేకపాటి కుటుంబానికి విధేయుడుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభిమానిగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరివాడిగా మెలుగుతూ ఉండేవాడు ఉదయగిరి వైసీపీ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సలహా మేరకు లక్ష్మీప్రసాద్ రెడ్డిని జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా నియమించినట్లు తెలిపారు మద్దూరి మాట్లాడుతూ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా డైరెక్టర్గా నా విధులను అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు

# దారిదోపిడి కేసులో 9 మంది అరెస్ట్-ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** నెల్లూరు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారిదోపిడి కేసులో 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిందితుల నుంచి రూ.2.30 లక్షల నగదు, రూ.90 లక్షల విలువైన1.758 కిలోల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులంతా తిరుపతి జిల్లా వాసులన్నారు.



నెల్లూరు నగర వ్యాపారులు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇంటికి వెళ్తుండగా రామ్మూర్తి నగర్ వద్ద దోపిడీ జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన నెల్లూరు టౌన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిసిఎస్ డిఎస్పీ శివాజీ రాజు, బాలాజీ నగర్ పిఎస్ ఇన్ స్పెక్టర్ వీరా నాయక్, సిసిఎస్ సిఐ కోటేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ వేమారెడ్డి , పోలీస్ సిబ్బందిని అభినందించి, రివార్డులు అందజేశారు.

# పేదలకు రాజనేని సంక్రాంతి కానుక




**చిల్లకూరు మేజర్ న్యూస్:**చిల్లకూరు మండలం,చేడిమాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేడిమాల మరియు చుట్టుపక్కల గ్రామాల పేదలకు ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు,శ్రీమతి శిరీష చేతుల మీదగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం పేద ప్రజలకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సంక్రాంతి కానుకను అందజేయడం సంతోషంగా ఉందని, పేదలకు సాయం అందించడంలో ఉండే సంతోషం మరి ఎక్కడ ఉండదని,పేదలకు విద్యా,వైద్యం అందించేందుకు రాజనేని చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద చారిటబుల్ సొసైటీ 12వ వార్షికోత్సవ వేడుకలు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం మల్లాంకు చెందిన వివేకానంద చారిటబుల్ సొసైటీ 12వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.దాతలు సహకారంతో 200 మంది పేదలకు చీరలు,12 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల రూపాయల నగదును అందజేసి,ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాకాడు సిఐ హరికృష్ణ,దువ్వూరు శేషురెడ్డి,టి మనోహర్ రెడ్డి,స్థానిక ఎస్ఐ గోపి,సాయిరెడ్డి,దాతలు, ట్రస్టు అధ్యక్షులు రహంతుల్లా,ఆశా సీనయ్య పలువురు పాల్గొన్నారు.

# అందరూ సంతోషంగా ఉండడమే పండగ.



## -నిరుపేదలైన 600 మందికి నిత్యావసర సరుకుల

## పంపిణీ-నుడా చైర్మెన్ ముక్కాల ద్వారకనాథ్.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో శనివారం నాడు స్టోన్ హౌస్ పేటలోని ఎస్ బి యస్ కళ్యాణ మండపం నందు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం , దాతల సహకారంతో మన సంక్రాంతి పండుగ మన పెద్దల పండగ కార్యక్రమంలో నిరుపేదలైన 600 మందికి నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ పాల్గొని నిరుపేదల ఆర్యవైశ్యులకు ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందం,ఈ యొక్క సంక్రాంతి పండుగ వాతావరణం లో పేద, ధనిక అని తేడా లేకుండా అందరూ పండుగ జరుపుకోవాలనే ఆలోచనతో సుమారు 600 కుటుంబాలకు ఒక్కొక్కరికి 2000 రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంచడం జరిగిందన్నారు రాబోయే రోజుల్లో కూడా నిరుపేదలైన ఆర్యవైశ్యులకు అర్బన్ ఆర్యవైశ్య సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ తోడుగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ కోట సూర్యనారాయణ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ పేర్ల సీతారామ రావు , కార్యదర్శి బైసాని జ్యోతి ప్రసాద్ , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానం చైర్మన్ శ్రీరామ్ సురేష్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య మహిళా విభాగం , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## కరటంపాడులో ఎమ్మెల్యే జన్మదినోత్సవ వేడుకలు



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు మండలం కరటంపాడులో శనివారం స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ కేక్‌ను రాజేంద్రనాయుడు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమ్‌రెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రజాసేవలో తరించాలని, రానున్న ఎన్నికల్లో కూడా విక్రమ్‌రెడ్డి అఖంఢ మెజారిటీతో విజయం సాధించి ప్రజలకు సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు నెట్టెం పిచ్చయ్యనాయుడు, శేషయ్య, అలీఖాన్, ఉస్మాన్‌ఖాన్, కంచర్ల వెంగయ్య, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలముగ్గులపోటీలు నేడే

ఆత్మకూరు,మేజర్‌న్యూస్:ఆత్మకూరు పట్టణంలోని జె.ఆర్.పేటలోని శ్రీశ్రీశ్రీ వినాయకస్వామి విగ్రహం వద్ద వినాయకస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగల సందర్భంగా ఆదివారం(భోగిపండుగనాడు) మధ్యాహ్నం 3గంటలకు ముత్యాలముగ్గుల పోటీలు నిర్వహిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రాచీన సంస్కృతీసాంప్రదాయాలను అందరికీ గుర్తుచేయాలని, అంతరించి పోకూడదన్న లక్ష్యంగా ఈపోటీలను నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు. మహిళలు ఆసక్తిగా ఈపోటీల్లో అధికంగా పాల్గొనాలని , విజేతలకు ప్రథమబహుమతిగా 5004రూపాయలు, ద్వితియబహుమతిగా 3006రూపాయలు, తృతియబహుమతిగా 2007రూపాయలు ప్రోత్సాహక నగదు అందజేస్తామని వారు తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు 9440465794, 9440108484, 9603018249, 6281845587, 9491539487 నెంబర్లకు సంప్రతించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు కోరారు.

## మూడు మృతుల కుటుంబాలకు "కంచి" 30వేల ఆర్ధికసాయం



ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, పారిశ్రామికవేత్త కంచి పరమేశ్వరరెడ్డి శనివారం ఇటీవల మృతిచెందిన ముగ్గురి కుటుంబాలకు 10వేలరూపాయల వంతున 30వేల రూపాయల ఆర్థికసాయమందించారు. జిల్లా వైద్యశాలలో దాదాపు రోజుకు ఆరేడు వందలమందికి అత్యంత రుచికరంగా మధ్యాహ్నం భోజనం సమకూరుస్తూ నిత్యాన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న పరమేశ్వరరెడ్డి తన దాతృత్వంలో మరో సామాజిక సహాయ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో మీతిచెందిన వారి కుటుంబాలకు 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నారు. అందులోభాగంగా శనివారం మండలంలోని రావులకొల్లులో ఇటీవల మృతిచెందిన సత్తెనపల్లి పెంచలయ్య కుటుంబాన్ని పరమేశ్వరరెడ్డి పరామర్శించి 10వేలరూపాయలు అందజేశారు. 22వవార్డు పేరారెడ్డిపల్లిలో ఇటీవల మృతిచెందిన కోటకొండ రత్నమ్మ కుటుంబాన్ని కూడా కంచి పరామర్శించి ఆకుటుంబానికి 10వేల రూపాయలు అందజేశారు. టిడ్కోగృహసముదాయంలో నివాసంఉంటూ ఇటీవల మృతిచెందిన కాలికోట రవి కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించి ఆ కుటుంబానికి కూడా 10వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పాల్గొని ప్రసంగిస్తూ ఆత్మకూరు ప్రాంతంలో అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి దానగుణం అనిర్వచనీయమన్నారు. ఆయన భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కేతా కోరారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మెప్మా ఆర్‌పి పద్మావతి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె





**-శిబిరంవద్ద నిరసన**

**-జనాల్లో సంతకాలసేకరణ**

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, ఇతర డిమాండ్లు ఆమోదించాలంటూ ఆత్మకూరులో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధికసమ్మె కొనసాగుతోంది. ఆత్మకూరులో.అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీ నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారానికి 33వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఇందులో భాగంగా వారంతా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము 32రోజులుగా నిరవధికసమ్మె చేస్తున్నామని, అయినా ముఖ్యమంత్రి స్పందించడంలేదని, కానీ అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టి సచివాలయాల సిబ్బందిచేత విధులు నిర్వహింపబూనడం, ఈనెల5వతేదీనుండి విధుల్లో చేరకుంటే చర్యలని బెదిరించడం, తాజాగా ఎస్మాచట్టం ప్రయోగించడం, అనంతరం షోకాజ్‌నోటీసులు జారీచేసేలా నిర్ణయించడం, 10రోజులగడువు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని చెబుతుండడం తదితర ఉద్యమ అణచివేతచర్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు శిబిరంవద్ద నిరసన కార్యక్రమంతోపాటు పట్టణంలోని పలుప్రాంతాల్లో కోటిసంతకాల సేకరణలో భాగంగా ప్రజలు, మేధావులు, న్యాయవాదులు తదితరులనుండి సంతకాలను సేకరించారు. జగనన్నకుచెబుదాం, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారించాలని, న్యాయమైన కోర్కెలు ఆమోదించాలని, కనీసవేతనాలు చెల్లించాలనే బ్యానర్లపై వారు సంతకాలు చేయించారు. తమ పట్ల కక్షసాధింపు ధోరణి విడనాడి న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టుకమిటి ప్రధానకార్యదర్శి పి.రాధ, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, యుటిఎఫ్ నాయకులు హెచ్.హరికృష్ణ, సిఐటియు మండల అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, రైతుసంఘం మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఉద్యమంలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కోటిసంతకాలసేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరులో అంగన్‌వాడీలు కార్యదర్శి రాధ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకారం చుట్టగా శనివారం కొనసాగించారు. అంగన్‌వాడీలందరికీ కనీసవేతనాలు చెల్లించాలని, సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్లను ఆమోదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు,అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి ఇదే చిట్ట చివరి సంక్రాంతి





**చీడ పీడలను భోగి మంటల్లో వేసే తెలుగు ప్రజలు వాటికి**

**వైసీపీ చీకటి జీవో లను, జాబ్ కేలండర్**

**హామీ పత్రాలను జత పరచండి.**

**రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే సైకో పాలన**

**పోవాలి... సైకిల్ పాలన రావాలి**

**- షేక్.అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి.శ్రీనివాసులు రెడ్డి**

నెల్లూరు,మేజర్‌న్యూస్: తెలుగుయువత నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట ముందస్తు భోగి మంటలు వేయడం జరిగింది. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో పాలన పోవాలని నినదిస్తూ జాబ్ కేలండర్ హామీ పత్రాలను, చీకటి జీవో లను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రవణయ్య, నగర అధ్యక్షులు మామిడాల.మధు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రాజానాయుడు, అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్,తెలుగు మహిళ అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, వడ్లమూడి రమేష్, %ఐచీూఖీ% అధ్యక్షుడు అమ్రుల్లా, , నన్నే సాహెబ్, దర్శి హరికృష్ణ, నారా శ్రీనివాసులు, మాతంగి కృష్ణ, అంచురు.శ్రీనివాసులు, జలదంకి సుధాకర్ ఖజానా బ్రహ్మయ్య మరియు తెదేపా, తెలుగుయువత నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా టిడిపి నేతలు షేక్.అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ......4ఏళ్ల 8 నెలల వైసీపీ పాలన లో యువత భవిష్యత్తు అంధకారం లోకి వెళ్ళింది. ప్రతీ ఏడాది జాబ్ కేలండర్ విడుదల చేస్తానని, ఉద్యోగాలు ఇస్తామని యువత ను జగన్మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారు.2 లక్షల 43 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయకుండా వైసీపీ ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తోంది. ఉద్యమించిన యువత పై అక్రమ కేసులు బనాయిస్తోంది, అరెస్టుల కు తెగబడుతోంది.5 ఏళ్లలో ఒక్క డీఎస్సీ లేదు, ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదు. రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు, పెట్టుబడులు ప్రభుత్వ అసమర్ధత తో వైసీపీ నేతల తీరు తో వెనక్కి వెళ్తున్నాయి.ఆడుదాం ఆంధ్ర పేరిట యువత ను మభ్య పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నాణ్యత లేని ఆట వస్తువుల తో క్రీడా ప్రాంగణాలు, కనీస వసతులు చూపకుండా ఆర్భాటపు ప్రచారాలకు, వివాదాస్పద వ్యాఖ్యలకు కేంద్రం గా మార్చుతోంది.రాష్ట్రంలో నియంత పాలన సాగుతోంది. ఇష్టారీతిన పోలీసు ఆంక్షల పర్వం సాగుతోంది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ది చేకూర్చే చీకటి జీవో లు ఇష్టారీతిన జారీ అవుతున్నాయి.జిల్లా లో దళితుల పై, సామాన్యుల పై వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు, పోలీసులు వేధిస్తున్నారు, ప్రశ్నించే గొంతుకలను వైసీపీ ప్రభుత్వం అణచి వేస్తోంది.రాష్ట్రాన్ని సైకో ముఖ్యమంత్రి పాలిస్తున్నారు. ప్రజా సమస్యలు పట్టని ఈ ముఖ్యమంత్రి ను గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.భోగి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలు తమ ముంగిళ్ళ లో వేసే మంటల్లో జాబ్ కేలండర్ హామీ పత్రాలు, చీకటి జీవో కాపీ లను దగ్ధం చేసి సైకో పాలన కు చరమ గీతం పాడాలని పిలుపు ఇస్తున్నాం.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కిలివేటి.





**ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలి.**

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయగలగాలి.**

**ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలించేలా ఉండాలి.**

**పత్రికల పాత్ర వెలకట్ట లేనివనివని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** నేటి దినపత్రిక సూర్య 2024 క్యాలెండర్ నుసూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య శనివారం ఆయన నివాసంలో సూర్య దినపత్రిక ఉమ్మడి నెల్లూరు జిల్లా బ్రాంచ్ మేనేజర్ షేక్ నజీర్ భాషా ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మార్పుకు,ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలని. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభాలు పత్రికలేనన్నారు.పత్రికలు లేని సమాజాన్ని ఊహించ లేమన్న వారు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలించేలా ఉండాలన్నారు.పత్రికల పాత్ర వెలకట్ట లేనివని,విలువలతో కూడిన జర్నలిజం సమాజంలో చిరస్థాయిగా నిలుస్తుందన్నారు.పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకొని అప్రతిహతంగా సాగిపోతున్న మనందరి నేటి దినపత్రిక సూర్య దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రసంగించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. జర్నలిజం విలువలను కాపాడుకుంటూ ప్రజల సమస్యలను నాయకులు, అధికారుల దృష్టికి తీసుకొస్తూ వాటిని పరిష్కరించే విధంగా తీవ్ర కృషి చేస్తున్న నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి మరియు సిబ్బందికి ఆయన అభినందనలు తెలుపుతూ ఇదేవిధంగా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరేలా అవగాహన కల్పించడంలో సహకరించాలని కిలివేటి సంజీవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు పిలివేటి సంజీవయ్యతో పాటు నాయుడుపేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి. వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. నాయుడుపేట మండల సచివాలయ కన్వీనర్ వట్టూరు కిషోర్ యాదవ్. వైసిపి సీనియర్ నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి. తిమ్మాజీ కండ్రిగ సర్పంచ్ ప్రకాశం. మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షబ్బీర్. వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్. వైసిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. మహేష్. రమణయ్య. రవి. వైష్ణవి స్వీట్స్ బద్రి వెంకటప్రసాద్. లక్ష్మయ్య బ్రదర్స్. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలిపిన అఖిలపక్షం.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో జరుగుచున్న అంగన్వాడీల నిరసన దీక్షకు శనివారంఅఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గారి ఆదేశానుసారం టిడిపి, జనసేన పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్దకు పార్టీ శ్రేణులు చేరుకొని, ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అంగన్వాడి మహిళల డిమాండ్లను పరిష్కరించాలంటూ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా అంగన్వాడి మహిళలు చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ ,జగన్ మొండి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కల్లబొల్లి మాటలు చెప్పి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఎద్దేవా చేశారు. సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నటువంటి అంగన్వాడి మహిళలకు తగిన వేతనాలను అందించకుండా సైకో జగన్ కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. మరో మూడు నెలల్లో జగన్ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను సన్మానించిన తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.**

సూళ్లూరుపేట శాసనసభ్యులు పిలివేటి సంజీవయ్యను నాయుడుపేట మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి శనివారం ఆయన నివాసంలో ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది. మూడవసారి సూళ్లూరుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు కావడంతో మొట్టమొదటిగా మా నివాసానికి విచ్చేసిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు అని మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రమణ్యరెడ్డి తెలియజేశారు. అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. ఏది ఏమైనా 2024లో రాబోవు ఎన్నికలలో అందరం కలిసికట్టుగా విజయ సాధనకు కృషి చేస్తామని



ఆయన ఎమ్మెల్యేతో అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. వైసిపి నాయకులు ఏకోలు మున స్వామి నాయుడు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వి.పి.ఆర్



**నెల్లూరు,మేజర్న్యూస్:** పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి. అల్లూరు మండలం వెస్ట్ గోగులపల్లి గ్రామానికి చెందిన దాసరి సాయికుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం బాలుడి తండ్రి దాసరి గోపాల్ కు 80 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. వివరాల మేరకు.. వెస్ట్ గోగులపల్లి గ్రామానికి చెందిన దాసరి సాయికుమార్ అనే బాలుడు ఊపిరితిత్తుల వ్యాధితో బాధ పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీసీఎం దృష్టికి తీసుకువెళ్లగా.. 80 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును విడుదల చేశారు. ఈ చెక్కును వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, తన సోదరులు ప్రేమిరెడ్డి కోటారెడ్డి ఆధ్వర్యంలో తన నివాసంలో సదరు బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. దాంతో వారు ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలుడి తండ్రి గోపాల్, పుచ్చలపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన వి.పి.ఆర్



**నెల్లూరు,మేజర్న్యూస్:** పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని జిల్లాకు చెందిన పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం అసోసియేషన్ క్యాలెండర్ను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిచేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. క్యాలెండర్ను వీపీఆర్ చేతులమీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ ప్రెసిడెంట్ గడ్డం హనోక్, జనరల్ సెక్రటరీ ఎ.రమేష్, ట్రెజరర్ కిషోర్కుమార్, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ రాజు, సదాశివరావు, జాషువా, శ్యామ్ ప్రసాద్, సుధీర్బాబు, పీటర్ ఆత్మామీనన్, సునీల్ గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే అరెస్ట్ చేస్తాం

**- నెల్లూరు రూరల్ సీఐ పి.సుబ్బారావు**



**నెల్లూరు రూరల్ క్రైమ్ న్యూస్** సంక్రాంతి పర్వదినం సందర్భంగా అక్కడక్కడ కోడి పందాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో అలాంటి అవాంఛనీయ సంఘటనలపై పోలీసు శాఖ నిఘా పెట్టింది. నెల్లూరు రూరల్ కోడూరుపాడు శివార్లలో జరుగుతున్న కోడిపందాలపై నెల్లూరు రూరల్ సీఐ పి.సుబ్బారావు ఎస్ ఐ లక్ష్మణ్ వారి బృందంతో దాడులు నిర్వహించారు. ఇందులో 9 మంది వద్ద నుండి సుమారు 35 వేల రూపాయలు నగదు, నాలుగు కోళ్లను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ సంక్రాంతి ఎటువంటి కోడిపందాలు నిర్వహించరాదని, ఒకవేళ నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# లిటిల్ ఇంగ్లాండ్ కు పూర్వవైభవం తెస్తా పసుపులేటి సుధాకర్ వెల్లడి.



బోగోలు మేజర్ న్యూస్:–బిట్రగుంట అభివృద్ధికి అవసరమైతే సొంత నిధులు వెచ్చిస్తా.. సెంట్రల్ ప్రాజెక్టుల కోసం ఎన్ని కోట్లు పెట్టడానికైనా సిద్ధం. బిట్రగుంటలో 850 ఎకరాల్లో మూడు ప్రాజెక్టులకు ప్రణాళిక..రైల్వే అధికారులకు ఇప్పటికే నివేదికలు ఇచ్చిన ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్వైజర్ అసోసియేషన్..వందేబారత్ రెండో ప్రాజెక్టు, అల్యూమినియం గూడ్స్ కోచ్, సోలార్ ప్రాజెక్టులకి ప్రతిపాదన 250 కోట్ల రూపాయల నుంచి 500 కోట్ల వరకు ఖర్చు అవుతుందన్న రైల్వే అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఇప్పటికే తాను బీజేపీలో ఉండగా కేంద్రం దృష్టికి బిట్రగుంట రైల్వే లోకోషేడ్ అంశాన్ని తీస్కెళ్ళిన పసుపులేటి తెలిపారు. సంక్రాంతికి పండుగ సందర్భంగా జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవం చేశారు. లిటిల్ ఇంగ్లాండ్ గా పిలుచుకునే బిట్రగుంట అభివృద్ధికి అవసరమైతే ఎన్ని కోట్ల రూపాయల అయినా సొంత నిధులను ఖర్చు పెట్టడానికి తన సిద్ధంగా ఉన్నానని పసుపులేటి సుధాకర్ తెలిపారు. రైల్వే అసోసియేషనఆధ్వర్యంలో పసుపులేటిసుధాకర్ నేతృత్వంలో జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలను బిట్రగుంటలో శనివారం ప్రారంభించారు పసుపులేటి సుధాకర్ సుగుణమ్మ దంపతులు. ఈ సందర్భంగా రైల్వే అసోసియేషన్ నేతలు పసుపులేటి సుధాకర్ తో మాట్లాడారు బిట్రగుంట అభివృద్ధి కోసం ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివేదికలు తయారు చేసామని వాటిని రైల్వే అధికారులకు పంపించామని చెప్పారు. అందులో భాగంగా వందే భారత్ రెండో ప్రాజెక్ట్, అల్యూమినియం గూడ్స్ కోచ్, సోలార్ ప్రాజెక్టుల నివేదిక ఇచ్చామని చెప్పారు. 850 ఎకరాల్లో దాదాపు 500 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పగా బిట్రగుంట అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేస్తానని పసుపులేటి సుధాకర్ హామీ ఇచ్చారు. ఇప్పటికే తాను బిజెపిలో ఉండగా కేంద్రం దృష్టికి బిట్రగుంటకు సంబంధించిన లోకో షెడ్, ఇతర అంశాలను తీసుకెళ్లాలని చెప్పారు. ఈ ప్రాజెక్టుల్లో ఏదో ఒక ప్రాజెక్టు వస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, కావలి నియోజకవర్గం లో వేలాదిమందికి జీవనాధారం దొరుకుతుందని సుధాకర్ అన్నారు. తొలినుంచి తాను పుట్టిన నెల, తన సొంత ఊరికి ఏదో ఒకటి చేయాలనే తపనతో ముందుకు వెళుతున్నానని, ఖచ్చితంగా లిటిల్ ఇంగ్లాండ్ అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తానని పశువులేటి సుధాకర్ చతెలిపారు. దీంతో రైల్వే అసోసియేషన్ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.సందడిగా ఫుట్బాల్ పోటీలు జాతీయస్థాయిలో నిర్వహించిన ఫుట్బాల్ పోటీలు సందడిగా జరిగాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా ఫుట్బాల్ ఆడారు. జాతీయస్థాయి పోటీలు బిట్రగుంట కేంద్రంగా జరుగుతుండడంతో క్రీడాకారులు ఆనందం వ్యక్తపరిచారు. వారికి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయడంలో పసుపులేటి సుధాకర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్రీడా పోటీలు ముగిసిన తర్వాత విజేతలకు పసుపులేటి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం జరగబోతోంది. సంక్రాంతి సంబరాలకు తమకు పసుపులేటి సుధాకర్ ఉద్యోగ , ఉపాధి అవకాశాల విషయంలో హామీ ఇవ్వడంతో బిట్రగుంట వాసులు కావలి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సొంతనిధులతో పంచాయతీ దాహం తీర్చిన కామిరెడ్డి

**చింతంరెడ్డి గంగిరెడ్డి జ్ఞాపకార్థంతో వాటర్ ప్లాంట్**

**రిబ్బన్ కటింగ్ చేసిన కామిరెడ్డి దంపతులు**

**పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు కార్యకర్తలు**

**ప్రారంబొత్సవంలో ముఖ్యఅతిదులుగా**

**పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి**



పెళ్లకూరు మేజర్ న్యూస్: తమ సొంత నిధులతో చిల్లకూరు పంచాయతీ పరిసర ప్రాంతాల ప్రజల దాహన్ని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తీర్చారు. మండలంలోని చిల్లకూరు నందు చింతంరెడ్డి గంగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ జ్ఞాపకార్థంతో పంచాయతీ ప్రజలకు నూతనంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా కామిరెడ్డి దంపతులు ప్రభావతమ్మ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేస్తూ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, జేసీస్ కన్వీనర్ కరుణం రఘు నాయుడు, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, యువజన విభాగ అధ్యక్షులు ఓడూరు వినోద్ కుమార్ రెడ్డి, నాయకులు పివి రమణా రెడ్డి,అట్ల కృష్ణయ్య, మట్టిపాటి చెంగయ్య, మాతయ్యా, సాగి జితేంద్ర, కన్నలి బాలాజీ శ్రీపురం మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సెలవుల్లో క్రీడల పోటీలు అభినందనీయం.



**-డీఎస్పీ ఎం. నారాయణ రెడ్డి**

గూడూరు రూరల్. మేజర్ న్యూస్ .పండుగల సమయంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల సేవలను డీఎస్పీ కొనియాడారు. శనివారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో సంక్రాంతి క్రికెట్ క్రీడా పోటీల జెర్సీలనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ తన మిత్రులతో కలిసి సంక్రాంతి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయ భన్నారు. ఈ పోటీలలో పోలీస్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, న్యాయ శాఖ, బెస్ట్ ఫ్రెండ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్. జమాలుల్లా, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్, గోపి, కృపానిధి, నిరంజన్, వెంకి, ఆయా జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

వింజమూరు మేజర్ న్యూస్దవింజమూరు పంచాయతీ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు మరియు పంపిణీ చేశారు వన్ విలేజ్ వన్ ఇండియా నినాదంతో తిప్పిరెడ్డి చలమారెడ్డి నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిప్పిరెడ్డి నారపరెడ్డి ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు పంచాయతీలో సుమారు 33 మంది పంచాయితీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరందరికీ దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నారపరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు అదేవిధంగా వారికి ఏ సమస్య వచ్చినా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు మా ట్రస్ట్ ద్వారా కార్మికులకు అవసరమైన సహాయాన్ని అందిస్తామని ఆయన తెలిపారు సమాజంలో ఎంతో మంది ధనికులు ఉంటారని అందరికీ సేవా తత్పరత కలగదని కావున ఏ కొద్ది మంది అయినా సేవాభావాన్ని వ్యక్తపరిచి పేదలను ఆదుకోవాలని సూచించారు పారిశుద్ధ్య కార్మికులు మనం ఎవరూ చేయలేని పనిని వారు చేసి మనకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నారని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువే అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి సర్పంచి ఎన్ సుజనా ఉప సర్పంచ్ ఎం జయలక్ష్మి వై రఘురామిరెడ్డి ఎం రాజారెడ్డి జూపల్లి రాజారావు మద్దూరు రాజగోపాల్ రెడ్డి పంచాయతీ ఈవో బి శ్రీనివాసులు రెడ్డి చైర్మన్ కుటుంబ సభ్యులు భరత్ ప్రత్య హాసిని హర్షిత్ రితేష్ రెడ్డి తదితరులు ఉన్నారుద

## ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలన్నదే మోదీ

## లక్ష్యం: దువ్వూరు శరత్ చంద్రారెడ్డి.

## మొలకలపూడి,చిల్లమూరులలో వికసిత భారత్

## సంకల్ప్ యాత్ర.



చిట్టమూరు మేజర్ న్యూస్కేంద్ర ప్రభుత్వ పథకాలు సామాన్యులందరికీ అందాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత భారత్ సంకల్ప్ యాత్రను ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు భాజపా మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి తెలిపారు. శనివారం చిట్టమూరు మండలం చిల్లమూరు,మొలకలపూడిలలో నిర్వహించిన సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నోడల్ అధికారి,స్థానిక ఈవోపీఆర్డి మనోహర్ గౌడ్ అధ్యక్షతన 17 శాఖల మండల స్థాయి అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల ప్రధానమంత్రిగా మోదీ పాలనలో క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు, కేటాయింపులు,వినియోగం తదితర అంశాలపై వివరించి, అవగాహన కల్పించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకనుగుణంగా సబ్సిడీ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలు, వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య,సుంకర అల్లెయ్య, తిరుపతి వెంకటేశ్వర్లు,యువ మోర్చా నాయకులు భాను వర్ధన్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా ఎమ్మెల్యే "మేకపాటి" జన్మదినోత్సవ వేడుకలు







### -ఆలయంలో పూజలు, కేక్‌కటింగ్‌లు, చీరల పంపిణీ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో శనివారం స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆత్మకూరు పట్టణశివార్లలోని హనుమాన్‌జంక్షన్‌వద్ద శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడనుండి మోటర్‌బైక్‌ర్యాలీగా ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంకు చేరుకొని విక్రమ్‌రెడ్డి జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టి పండుగ వాతావరణంలో వేడుకలను ఘనంగా ఆనందోత్సాహాలతో నిర్వహించారు.స్థానిక ఎస్‌టి కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. సాయంత్రం పట్టణంలో బాణాసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. విక్రమ్‌రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నిండునూరేళ్ళపాటు సుఖసంతోషాలతో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని, రాజకీయంగా మరింతగా ఎదగాలని వారంతా ఆకాంక్షించారు. ఈసందర్భంగా పట్టణంలో అడుగడుగునా విక్రమ్‌రెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పీటిసి సభ్యులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, స్థానిక మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి,జెడ్పీటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పమిడిపాడు,ఆరవేడు సర్పంచ్‌లు మాలెపాటి సతీష్‌నాయుడు, సూరం ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళవేణు, కొప్పోలు రమాదేవి, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, దగ్గుమాటి శివకోటారెడ్డి, తుమ్మల త్రివేణి, నోటి విజయజ్యోతి, మహబూబ్‌బాషా,సయ్యద్ నౌషాద్‌బేగమ్, పట్టణ వైసిపిబూత్‌కన్వీనర్ సయ్యద్ జమీర్‌బాషా, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, కొప్పోలు చిన్నపురెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, ముతీవూర్‌రెహమాన్, కలామ్, రహీమ్, అబ్దుల్లా, పలువురు కౌన్సిలర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతను సక్రమమార్గంలో నడిపేలా డివైఎఫ్ఐ ఆటలపోటీలు అభినందనీయం




### -యువపారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డితారక్‌నాథ్‌రెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నాలుగు దశాబ్దాలుగా ఆత్మకూరులో సంక్రాంతి పండుగల సందర్భంగా యువతను సక్రమమార్గంలో నడిపేలా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటలపోటీలను నిర్వహించడం హర్షదాయకం, అత్యంత అభినందనీయమని యువపారిశ్రామికవేత్త, బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో డివైఎఫ్ఐ నాయకులు ఆళ్ళహజరత్తయ్య, నందా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంక్రాంతి ఆటలపోటీలను ఏర్పాటుచేయగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న తారక్‌నాథ్‌రెడ్డి ప్రసంగించారు. సంక్రాంతి పండుగల సందర్భంగా యువత పెడత్రోవపట్టే అవకాశాలుంటాయని, వారి దృష్టి మరల్చేలా ఆటలపోటీలు నిర్వహించడం, అందునా నలబైసంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిఏటా నిర్వహించడం అత్యంత అభినందనీయమన్నారు. యువతకు ఆటలు, క్రీడలు బహుళప్రయోజకరమని, ప్రత్యేకంగా సంక్రాంతి సందర్భంగా ఆటలపోటీల్లో పాల్గొనేవారు సంతోషంగా, ఉల్లాసభరితంగా ఉండగలరని, దేహదారుఢ్యం సమకూరుతుందని, మానసికప్రశాంతత లభిస్తుందని తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఏటా డివైఎఫ్ఐ ఆటల పోటీలను నిర్వహించడం ఆత్మకూరుకే గర్వకారణమని, ఇతరులకు స్ఫూర్తిదాయమని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఈవిధంగా సంక్రాంతి ఆటలపోటీలను కొనసాగించాలని, యువతను క్రీడలు, ఆటలపట్ల ప్రోత్సహించాలని బొమ్మిరెడ్డి కోరారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న తారక్‌నాథ్‌రెడ్డి స్వయంగా బ్యాటింగ్‌చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఫుట్‌బాల్‌పోటీలను రిటైర్డ్ టీచర్, రెడ్‌క్రాస్‌సొసైటి చైర్మెన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తముపాధ్యాయ అవార్డు గ్రహీత మొహ్మద్ సాధిక్‌హుస్సేన్ ప్రారంభించగా వాలీబాల్ పోటీలను డివైఎఫ్ఐ నాయకుడు పొడమేకల శ్రీనివాసులు ప్రారంభించారు. తొలుత సంక్రాంతి ఆటలపోటీలను స్థానిక మున్సిపల్ బస్టాండువద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పట్టణ సిపిఎం మాజీ కార్యదర్శి ఎం.నాగేంద్ర జెండాఊపి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడా ప్రాంగణాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు ప్రారంభించారు. కామ్రేడ్ జక్కావెంకయ్య చిత్రపటానికి రైతుసంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్‌లు పూలమాల వేశారు. నందా శ్రీనివాసులు డివైఎఫ్క్ష్మ జెండాను ఎగురవేశారు. ప్రారంభ కార్యక్రమం సందర్భంగా అతిధిగా పాల్గొన్న బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డిని వారంతా శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని సభాధ్యక్షులుగా వ్యవహరించగా డివైఎఫ్ఐ నాయకులు కె.రిచ్చర్డ్, రాకేష్, శ్రీకాంత్, ఏ.హజరత్, షేక్ ఖాదర్‌బాషా, చక్రి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.





## కొండపల్లి ట్రస్టు ద్వారా పేదలకు పింఛన్లు అందజేత



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం రావిపాడు లోని కొండపల్లి ట్రస్ట్ ద్వారా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి పింఛన్లను అందజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ తమ గ్రామంలో అత్యంత పేద పేద వర్గాలు అనారోగ్య బాధితులు అధికంగా ఉన్నారని వారికి ప్రభుత్వం అందించే పింఛన్లు సహాయం తో పాటు తమ ట్రస్టు ద్వారా నెలకు ₹1000 వంతుల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు అంతేకాకుండా ఉడతా భక్తిగా ఈ చిరు సహాయాన్ని ప్రతినెల కొందరికి అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కేసీకే నాయుడు సర్పంచి కొండపల్లి లక్ష్మమ్మ కొండపల్లి సురేష్ మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు

## జబర్దస్త్ పిట్టలదొర ప్రస్థానం.



**కావలి మేజర్ న్యూస్:** స్వర్ణ మాధవ్ (పిట్టలదొర) అనే వ్యక్తి జబర్దస్త్ లో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాడు. ఈ పిట్టలదొర కావలిలో జన్మించాడు. తండ్రి స్వర్ణ పిచ్చయ్య తల్లి స్వర్ణ వెంకటమ్మ దంపతులకు స్వర్ణ మాధవ (పిట్టలదొర), జన్మించాడు. ఇతడు విద్యాభ్యాసం పదవ తరగతి వరకు విశ్వోదయ స్కూల్లో లో ఇంటర్ ,డిగ్రీ జవహర్ భారతి కాలేజీ చదివాడు. విద్యార్థి దశ నుంచే కళాకారుడుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. జబర్దస్త్ లో నాగబాబు , రోజా మంచి ఆశీస్సులు అందుకున్నారు. హీరో నాని గుడ్ కళాకారుడుగా ట్వీట్ చేశారు. యూట్యూబ్ లో పిట్టలదొరగా మంచి గుర్తింపు రావటమే కాకుండా 25 సినిమాలు వెండితెర మీద కనిపించడం ఆయన సొంతం చేసుకున్నాడు. కావలి నెల్లూరు జిల్లాలో సాంఘిక నాటకాలు క్రీడారంగంలో మంచి మక్కువగా ఉండడం ఎంతో ఆదరణ ఆయనకి ఉపయోగపడింది. ఆర్కెస్ట్రా లో కూడా పనిచేసిన ఘనత అయినది. స్కూల్లో క్రీడారంగాలు ఎన్. సి . సి లో చాలా ఎక్కువ ప్రాయోణ్యత చూపించేవాడు ప్లే బ్యాక్ 90 ఎం.ఎల్ త్రిబుల్ ఆర్ పుష్ప ఆర్గానిక్ మామ హైబ్రిడల్లుడు ఆలీ తో, బ్రహ్మానందం తో, సునీల్ తో ,తనికెళ్ల భరణి నటించిన ఘనత ఆయనది. హర్ష సాయి మూవీలో నటిస్తున్నాడు ప్రకాష్ రాజ్ కాంబినేషన్లో కూడా నటిస్తున్నాడు. నెల్లూరు ప్రాంతం అంటే ఆయనకి అంతా అభిమానం ప్రతి ఒక్కరు కూడా గౌరవప్రదంగా ఎంతో అభిమానించేవాళ్లు ఆయన ఈరోజు కూడా గురువుల్ని గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నెల్లూరు కళాకారులను అతను ఎంతగానో అభిమానించేవాడు.ఆయనకి నెల్లూరు ప్రజలు అంటే ఎంతో మక్కువ, సంక్రాంతి సందర్భంగా నెల్లూరు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - వి.పి.ఆర్ దంపతులు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రంగవల్లుల లోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్లు, భోగభాగ్యాల భోగితో ప్రారంభమయ్యి కమ్మని కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతిఇంటా నవక్రాంతిని నింపాలని వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్  వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన ఈ సంక్రాంతి సందర్భంగా వారు జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. హరిదాసుల కీర్తనలు, డూడూ బసవన్నల దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. రైతన్నలు, ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి మరింత మేలును చేకూర్చాలని, ఆ భగవంతుడు సరికొత్త వెలుగులు నింపాలని అభిలషించారు.

# భోగి పండుగ శుభాకాంక్షలు- ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి

## భోగిమంటల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా, రూరల్ నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ పర్వదినం సందర్భంగా  నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి భోగి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారని అందుకే దక్షిణాయానంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్ధమే భోగి పండుగ విశిష్టత అని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి  శనివారం ఒక ప్రకటనలో



తెలిపారు. పండుగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వేసే కార్యక్రమంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. భోగి పండుగ పర్వదినాన్ని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# నాదెండ్లను కలిసిన జనసేన జిల్లా నేతలు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మంగళగిరిలోని జ నసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లులు మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లాలోని పలు రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే భవిష్యత్ కార్యాచరణపై నాదెండ్ల మనోహర్ గారు  దిశానిర్దేశం చేశారు.

# కావలి పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన టు టౌన్ సిఐ .

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ ప్రజలకు రెండో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండవీటి శ్రీనివాస్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులు పిల్లలతో ఆనందంగా సంక్రాంతి సంబరాలు సంతోషంగా,ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. కావలి పట్టణంలో సంక్రాంతి సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాలు పడితే చర్యలు తప్పవని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



# శ్రీచైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకునికి రాష్ట్ర స్థాయి అవార్డు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం శ్రీచైతన్య డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం ( యన్ యస్ యస్ ) యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ పేరూరి వెంకట సాయితేజ రాష్ట్ర ఉత్తమ యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా అవార్డు పొందారు. జాతీయ యువజన దినోత్సవం మరియు వివేకానంద జయంతి సందర్భంగా వెలగపూడి లోని సచివాలయంలో 2022 -23 సంవత్సరానికి చెందిన రాష్ట్రస్థాయి జాతీయ సేవా పథకం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఏయస్ అధికారి,  కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ పోలా భాస్కర్ మరియు ప్రభుత్వ సహాయ కార్యదర్శి వై వెంకటపతి రావు ల చేతుల మీదుగా సాయితేజ ఈ అవార్డు స్వీకరించారు. కేవలం 7సంవత్సరాలనుండి అధ్యాపకుడిగా, యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేస్తున్న సాయితేజ రాష్ట్ర వ్యాప్తంగా పలు యూనివర్సిటీలకు చెందిన అధ్యాపకులతో పోటీపడి ఈ అవార్డు దక్కించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో స్టేట్ యన్ యస్ యస్ ఆఫీసర్ (సచివాలయం -వెలగపూడి ) డాక్టర్ పి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాగా తమ కళాశాల అధ్యాపకుడు సాయితేజ  ఉత్తమ యన్ యస్ యస్ అధికారి అవార్డు అందుకోవడం పట్ల కళాశాల చైర్మన్ డాక్టర్ బెజవాడ రవికుమార్, కరెస్పాండంట్ పాపిశెట్టి జానకిరామ్, ప్రిన్సిపాల్ పీవీ రావు హర్షం వ్యక్తం చేసారు. సాయితేజను కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్,  తదితరులు అభినందించారు..

## కాపు నాయకుడు రంగా విగ్రహా ప్రతిష్టకు సహకరించండి ఎమ్మెల్యేని కోరిన రంగా సైన్యం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో రంగా యువ సైన్యం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహానికి వెళ్లి ఎమ్మెల్యేతో డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ, రంగా విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు  మీరు సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్పందిస్తూ పట్టణంలో విగ్రహ ప్రతిష్టకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే విగ్రహ ప్రతిష్టకు అన్ని సౌకర్యాలు చూస్తున్నామని తెలిపారు. అనంతరం స్పందించిన డాక్టర్ ప్రభాకర్ నాయుడు మూడోసారి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి కావాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాసరావు, మండలి కృష్ణారావు,  హరి, కాపు నాయకులు తదితరులు ఉన్నారు.

## వి.పి.ఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ దంపతులు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వి.పి.ఆర్‌ఇంటికి చేరుకున్న మేయర్ దంపతులు.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మేయర్ స్రవంతి జయవర్ధన్ వి.పి.ఆర్‌తో ముచ్చటించారు.

## కోడి పందేల స్థావరాలపై దాడులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం ఫారెస్ట్ ఏరియాలో కోడిపందాలు ఆడుతున్నట్లు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావుకు సమాచారం అందడంతో సమాచారం అందుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి కోడిపందాలు ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఆరు మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఏడు కోళ్లు మరియు 13,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కావలి రూరల్ మండలంలో ఒక చర్చ అయితే అక్కడక్కడ చక్కర్లు కొడుతుంది. కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న కే శ్రీనివాసరావు రావడంతో కావలి రూరల్ మండలం ప్రజలు అప్రమైత్తమైనట్టు సమాచారం. ఎక్కడ కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా జాగ్రత్త పడినట్లు సమాచారం.